విశాలాంధ్ర

ఘనంగా లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి

దివ్యాంగులకు నైపుణ్య శిక్షణ : ఏడి జగదీష్

విశాలాంధ్ర-విజయనగరం: అంధుల ఆరాధ్య దైవం, సర్ లూయిస్ బ్రెయిలీ 214వ జయంతోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, స్థానిక యూత్ హాస్టల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. డిగ్రీ విద్యార్థి జి.వెంకటేష్‌కు ప్రభుత్వం మంజూరుచేసిన లాప్ టాప్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు జివిబి జగదీష్ మాట్లాడుతూ, బ్రెయిలీ మహనీయుడు అంధుల జీవితాల్లో వెలుగును నింపారని కొని యాడారు. ప్రస్తుతం అంధులు సివిల్ సర్వీసెస్ లాంటి పరీక్షలకు సైతం హాజరు కాగలుగుతున్నారంటే, దానికి బ్రెయిలీ లిపే కారణమని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లాలో దివ్యాంగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పిం చేందుకు, నిపుణుల సూచనలకు అనుగుణంగా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతోందని చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. మహేశ్వరరెడ్డి జిల్లా అంధ ఉద్యోగుల అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రాము, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సిహెచ్ ప్రదీప్ కుమార్, గాబ్రియేల్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రచ్చ రచ్చగా ఐవ్యాక్స్ కెమికల్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ

-ఇచ్చిన మాటను తప్పితే ప్రజాగ్రహం తప్పదు
-స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలంటూ డిమాండ్

విశాలాంధ్ర-పూసపాటిరేగ: స్థానికులకి ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదంటూ ఎనిమిది సంవత్సరాల గా ఐవాక్స్ పేపర్ కెమికల్ కంపెనీ యాజమాన్యం ఎవరితోటి అనుకూలంగా లేదని ఇప్పుడు మేము ఎందుకు ఈ కంపెనీ ఉండడానికి ఒప్పుకోవాలని మాకు ఇష్టం లేదని మా కండిషన్లకు ఒప్పుకుంటేనే మేము కంపెనీ ఉండడానికి ఒప్పుకుంటామని స్థానిక గుంప పంచాయతీకి సంబంధించిన ప్రజలు నాయకులు కంపెనీకి ఎదురు తిరిగారు. సోమవారం ఇవాళ బుధవారం ఉదయం కంపెనీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ కార్యక్రమం కంపెనీవారు కొన్ని గ్రామాలను మాత్రమే పిలిచి మిగిలిన గ్రామాలకు సమాచారం కూడా అందించలేదు స్థానిక గ్రామమైన గుంపాం గ్రామ స్తులు గత ఎనిమిది సంవత్సరాలుగా కంపెనీలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని మా పంటలు భూమి చెరువులు వాయు కాలుష్యం మూలంగా ప్రజలు ఎన్నో అనారోగ్యాలకు గురవుతున్నారని ఆ విషయం అడగడానికి ఎవరైనా వస్తే కంపెనీ యాజమాన్యం వారిపై కేసులు పెట్టి కోట్లు చుట్టూ తిప్పుతుందని దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పలువురు వ్యాఖ్యానించారు కంపెనీకి చేరువలో ఉన్న కందివలస పంచాయతీ నక్కన్నపేట గోవిందపురం గ్రామాలకు పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోయిందని పలువురు వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో గణపతి రావు తో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏ ఈ.

కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లు : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకి, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ కి వేతనాలు పెంచుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం జీవోలిచ్చినా జీతాలు పెంచకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మండిపడ్డారు. జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రధాన ద్వారము వద్ద బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బుగత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దశాలవారీగా హాస్పిటల్స్‌లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ఆసుపత్రులని ఎప్పటిక వ్వుడు శుభ్రం చేస్తూ శాంతియుతంగా పోరాటం చేస్తుంటే, టి.వి.టి గ్రూప్, స్కాట్ లేండ్ గ్రూప్ కాంట్రాక్టర్లు ఎవరి దన్నో చూసుకుని వర్కర్స్ చేస్తున్న పోరాటాలను చిన్నచూపు చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వం ఇచ్చిన జీవో ల ప్రకారం కాంట్రాక్టర్లు చేత జీతాలు ఇప్పించి వర్కర్స్ సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరంగా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు బాడంగి విద్యార్థులు

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం:మండలంలో నెహ్రూ యువ కేంద్రం విజయనగరం వారు మంగళవారం జడ్పీ పాఠశాల బాడంగి ప్రాంగణంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ గేమ్స్ ఐన కబడ్డీ, వాలీబాల్ గేమ్స్ 100మీ పరుగు ఈవెంట్స్‌లో ఇంటర్మీడియర్ విద్యార్థులు, జడ్పీ పాఠశాల విద్యార్థులు పోటీపడగా బాడంగి హైస్కూల్ విద్యార్థులు కబడ్డీ బాలుర విభాగంలో మొదటిస్థానం, కబడ్డీ బాలికల విభాగంలో మొదటి స్థానంలోను, వాలీబాల్ బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో 100 పరుగులో బాలురు మొదటి, రెండు స్థానాలు. బాలికలు మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. వీరు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక అవ్వ డంతో పాఠశాల హెచ్ఎం ఎస్ త్రినాథరావు పిడి మోహన్ ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

మాతృమూర్తికి నివాళులు...

విశాలాంధ్ర-బొబ్బిలి : ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు మాతృమూర్తి శంబంగి గౌరమ్మ 9వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే శంబంగి, ఆయన సోదరులు వేణుగోపాలనాయుడు వారి నివాసంలో పక్కి గ్రామంలో శంబంగి గౌరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబసభ్యులు ఉన్నారు.

పెరిగిన ధరలతో ప్రజల అవస్థలు పట్టవా?

విశాలాంధ్ర-శృంగవరపు కోట : పెరిగిన ధరలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర అవస్థ లు పడుతున్నా ఈ ప్రభుత్వానికి పట్టదా అని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రశ్నించారు. శృంగవరపుకోట పట్టణం శివారు బర్మా కాలనీ చాకలి వీధిలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్. నాయుడు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే బుధవారం పాల్గొన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకొని, రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చేస్తున్నారని ఆరో పించారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఆర్గ నైజింగ్ సెక్రెటరీ కాపుగంటి శ్రీనువాసురావు ఐటీడీపీ రాష్ట్ర సెక్రెటరీ సీహెచ్.కిరణ్, బీశెట్టి అరుణ, తదితర్లు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు కృషి : ఎంపీ జీవీఎల్

విశాలాంధ్ర-కొత్తవలస: మండలంలో డిగ్రీ కాలేజి ఏర్పాటుకు కృషిచేస్తానని బిజెపి.నాయకులు, రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహ రావు తెలిపారు. ఎస్. కోట నియోజకవర్గ పర్యటనలో భాగంగా పట్టణంలోని ఆర్.ఒ.బి., మార్కెట్ యార్డు, పి.హెచ్.సి. స్థలాన్ని పర్యవేక్షించారు. పి.హెచ్.సి. నిర్మాణ పనులు వేగవంతంచేయడానికి, ఆర్.ఒ.బి., గ్రంధాలయం, సమస్యలు పరిష్కరించడానికి జిల్లా అధికారులతో సంప్రదిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. నాయకులు, చొక్కాకుల అప్పారావు, సుబ్రహ్మణ్యం, తదితర నాయకులు పాల్గొన్నారు.

చినగుడిపాలలో వరిచేను కుప్పల దగ్ధం: రూ.50వేల ఆస్తి నష్టం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని చిన గుడిపాల గ్రామ పరిధిలో గల లండ వారి కళ్ళాల వద్ద బుధవారం ఉదయం 7 గంటలకు సంభవించిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన లండ అప్పన్న, ముత్యాలనాయుడు అన్నదమ్ములకు చెందిన వరిచేను కుప్పలు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు సమాచారం మేరకు కొత్తవలస అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.50వేల ఆస్తి నష్టం జరిగిందని స్థానికులు తెలిపారు.అగ్ని ప్రమాదంలో వరికుప్పలు దగ్ధమవ్వగా బాధిత రైతులు కన్నటీ పర్యంతమయ్యారు. గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు మాట్లాడుతూ గత ఏడాది ఇదే సమయంలో వీరికి సంబంధించిన వరి చేను కుప్పలు కాలిపోవడం కొసమెరుపుగా ఉందన్నారు. ప్రభుత్వం బాదిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సర్పంచ్ కోరారు.

టీడీపీ హయాంలోనే బీసీల అభ్యున్నతి : కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి: తెలుగుదేశం పార్టీ హయాంలోనే బిసి కులాల అభ్యున్నతి, సంక్షేమం జరిగిందని ఆ పార్టీ విజయనగరం జిల్లా టీడీపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. టీడీపీ విజయనగరం జిల్లా బీసీ విభాగం సర్వసభ్య సమావేశాన్ని చీపురుపల్లిలో నాగార్జున నివాసంలో బుధవారం జరిగింది. కార్యక్రమంలో నాగార్జున మాట్లాడుతూ బీసీ కులాల సంక్షేమాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. బీసీలపై కక్ష సాధింపు తప్ప వారి అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం ఏమాత్రం చర్యలు చేపట్టలేదన్నారు. బీసీ కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ వారి సంక్షేమానికి నిధులు కేటాయించలేదన్నారు. కార్పొరేషన్ చైర్మన్ లకు కనీసం కుర్చీలు ఇచ్చే పరిస్థితి వైకాపా లేదన్నారు. కార్పొరేషన్ల వల్ల బీసీలకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. టీడీప హయాంలో బీసీల సంక్షేమానికి, నిరుద్యోగ యువతకు ఉపాధి ఏర్పాటుకు సబ్సిడీ రుణాలను ఇచ్చిందన్నారు. ప్రతి ఏటా జిల్లాలో వేలాది మంది నిరుద్యోగులకు రాయితీ ఉపాధి యూనిట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలోగురవాన నారాయణ రావు, గాలి కంది మురళి నాయుడు, అల్లు విజయ కుమార్,మడిమి దేవేంద్రనాధ్, వెన్నె సన్యాసి నాయుడు,దంగా భూలోక,గాలి వెంకట రెడ్డి,రౌతు రామూర్తి, దుమ్ము అశోక్,మైలపల్లి సింహాచలం, ముల్లు రమణ, మండల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక భవిత కేంద్రం గరివిడి నందు లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, ఐఈఆర్టి రమణరావు, ఎమ్ ఆర్ సీ సిబ్బంది.ఈ సందర్భంగా ఆయన గొప్పతనాన్ని, విశిష్టతను మండల విద్యాశాఖాధికారి తెలియజేశారు.

కాంగ్రెస్ లో చేరిన జమ్ము

విశాలాంధ్ర-గరివిడి : ఆంధ్ర రత్న భవన్లో ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అధ్యక్షతన ప్రారంభమైన ఏపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో సొంత గూటికి చేరిన చీపురుపల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ కంటెస్టు అభ్యర్థి జమ్ము ఆదినారాయణ ఆంధ్ర రత్నభవన్ లో మరలా కాంగ్రెస్ లో కలిశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సలహాదారు కొప్పల రాజుగారు, ఏఐసీసీ కార్యదర్శులు మోయప్పన్,కృష్టాఫర్ తిలక్ లు,వర్కింగ్ ప్రెసిడెంట్స్ మస్తాన్ వలి, జాంగా గౌతమ్, రాకేష్ రెడ్డి, సుంకరి పద్మ, సీనియర్ నాయకులు ముళ్ళపూడి రాంబాబు, హరికుమార్ రాజు, డొలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిరిగి జమ్ము కాంగ్రెస్ గూటికి చేరారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: జిల్లా కలెక్టర్ సూర్య కుమారి తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా తహసిల్దార్ రమేష్ ను పి ఓ ఎల్ ఆర్, రీ సర్వే, జగనన్న భుహక్కు పత్రాలను ఎంతమందికి ఎన్ని పంపిణీ చేశారని ఆరా తీశారు. ఏడు గ్రామాల్లో 212 మంది లబ్ది దారులకు బూ హక్కు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని తహసిల్దారు తెలియజేశారు.సర్వే వేగవంతం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం దారుణం

విశాలాంధ్ర-గజపతినగరం : కుప్పంలో టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడంపై గజపతినగరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కేఏ నాయుడు బుధవారం విలేకరులకు ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన జరగకుండా అరాచకాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రతిపక్ష నేత అయినా చంద్రబాబుని సొంత నియోజకవర్గంలో పర్యాటిం చకుండా పోలీసులు అడ్డుకోవడం దారుణమని అన్నారు. బాధ్యతాయుత మైన ఉద్యోగం లో ఉంటూ ప్రజాస్వామ్య వ్యతిరేకంగా పనిచేసే ఆలోచన ఉన్న వారంతా వైసిపి జెండా కప్పుకోవాలని అన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రతిపక్షాలు గురిచేస్తున్న విధానాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా జీవో నెంబర్ ఒకటి ఇవ్వడం దారుణం అన్నారు

కోడిపందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు : సిఐ

విశాలాంధ్ర-రామభద్రపురం: సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లెల్లో కోడి పందాలు జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల రావు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సచివాలయ మహిళా పోలీసులతో స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహిస్తే తమకు తెలియజేయాలని మహిళా పోలీసులను ఆదేశించారు. ప్రజలకు కొత్త వ్యక్తులు వచ్చేటప్పుడు వారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో 17 సచివాలయాలకు సంబంధించిన మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

విశాలాంధ్ర-భోగాపురం:లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను భోగాపురం భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భవిత కేంద్ర ఐ.ఇ.ఆర్.పి రమణరాజు మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ అసాధారణ ప్రతిభను మనం స్మరించుకోవాలని, ఆరు చుక్కలతో బ్రెయిలీ లిపిని కనిపెట్టి ప్రపంచానికి, ముఖ్యంగా అంధులకు అక్షరజ్ఞానం ప్రసాదించిన మహనీయుడని అన్నారు. డిజిటల్ యుగంలో కూడా బ్రెయిలీ లిపిని వినియోగిస్తున్నామని, అదే అతని ప్రతిభకు తార్కాణమని అన్నారు. అనంతరం దివ్యంగులకు ఉచిత బస్సు పాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనిలు ఉదయలక్ష్మి, సర్వత్రాణి,డా. హిమబిందు పాల్గొన్నారు.

దాతల సహకారంతో పాఠశాలకు రన్నింగ్ వాటర్ ప్రారంభం

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని మాధవరాయమెట్ట వద్దనున్న ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన రన్నింగ్ వాటర్ సౌకర్యాన్ని బుధవారం ప్రారంభించారు. డిప్యూటీ డిఇవో కంది వాసుదేవరావు, స్థానిక తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్‌ల చేతులమీదుగా ప్రారంభించారు. స్థానిక కపిల్ కాంక్రీట్, స్టోన్ క్రషర్ అధినేతలు మురళి, ఈశుబాబులు రూ.40వేలతో రన్నింగ్ వాటర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే శోభా కాలేజ్ యాజమాన్యం ఫర్నీచర్ ఏర్పాటు చేయగా గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ పిఎస్‌కె యాజమాన్యం పాఠశాల చుట్టుపక్కల మట్టిని వేసి అందంగా తయారు చేసారు. ఈసందర్భంగా హెచ్ఎం కంది వెంకటరమణ చేసిన కృషిని పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో ఎం.నతీష్,మండల విద్యాశాఖాధికారి జె. జయశ్రీ, ఉపాధ్యాయులు ఎంవిఎస్ఎన్ దేవి, తదితరులు పాల్గొన్నారు.

కస్పా విద్యార్థులకు తైక్వాండో లో బంగారు పతకాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: డిసెంబర్ 26 నుండి 28 వరకు కర్నూల్ లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలలో కస్పా పాఠశాలకు చెందిన ఏ రిచితారెడ్డి, ఏ చందు, పి సాయి తారక్ హర్ష, పి హిమశ్రీ, కే సత్య, పి సాయి చైతన్య పతకాలు సాధించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శంకర్రావు వీళ్ళకు అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో పాఠశాలలో మరెన్నో క్రీడా విజయాలు సాధించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుల గోపాల్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి చర్యలు : కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు, పారిశ్రామికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో కలెక్టరు అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ఎగు మతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలను స్థాపించుట ద్వారా ఉపాధి అవకాశాలు పెంచాలని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి చెందితే యువతకు ఉపాధి వస్తుందన్నారు. పారిశ్రామికవాడ లకు కావలసిన భూసేకరణ ప్రక్రియ వేగవంతంచేయాలన్నారు. జిల్లా గుండా వెళుతున్న జాతీయ రహదారి మధ్య భారత రాష్ట్రాలకు ఎగుమ తులకు అవకాశం కల్పిస్తున్నదని, అదేవిధంగా విశాఖపట్నం నుండి ఎగుమతులకు అవ కాశం ఉంటుదని తెలిపారు. పి.ఎం .ఇ.జి.పి. మొదలైన కేంద్ర ప్రభుత్వ పథకాలకు ధరఖాస్తులను లక్ష్యానికి మించి తీసుకోవాలని, అర్హత కలిగిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించాలన్నారు. పారిశ్రామిక క్లష్టర్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పారిశ్రామిక యూనిట్లు స్థాపించాలని ప్రతి మండలానికి కనీసం 30సంఘాల ద్వారా ఏర్పాటుకు ఎంపిక చేయాలని తెలిపారు.జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం కమిటీ నివేదిక సమర్పిస్తూ సింగిల్ డెస్క్ పోర్టల్ నందు ఐదు దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. వై.ఎస్.ఆర్. జగనన్న బడుగు వికాసం పథకాలలో భాగంగా స్టార్టప్ ఇండియా పథకంలో సీతానగరం మండలం బూర్జ గ్రామం నకు చెందిన దళిత మహిళ ఎన్. యశోదమ్మకు బియ్యం మిల్లు మంజూరైందని, పారిశ్రామిక పార్కులకు భూమి గుర్తింపులో భాగంగా సీతంపేట మండలం, పనుకు వలసలో 30 ఎకరాలు, పాచిపెంట మండలంలో 2398 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. పాచిపెంట మండ లంలో 465 ఎకరాల స్థలం అనువుగా ఉందని ఏపిఐఐసి తెలియ జేసిందని చెప్పారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా ముపై దరఖాస్తులు ఆమోదిం చడం జరిగిందని తెలిపారు. పార్వతీపురం మండలం నాగూరులో బియ్యం మిల్లులు, కురుపాం మండలం లేవిడి గ్రామంలో చింతపండు క్లస్టర్ లను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ పి. కిరణ్‌కుమార్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, తదితర్లు పాల్గొన్నారు.

40 మందిని బలిగొన్న 40 ఇయర్స్ ఇండస్ట్రీ బాబు

ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర ఎద్దేవా

విశాలాంధ్ర-సాలూరు రూరల్: ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రచార ఆర్భాటాల వల్ల ఇప్పటివరకు 40 మంది మృతి చెందటం బాధాకరమని ఉపముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు. బుధవారం పెదపదం పంచాయతీ బాగువలస గ్రామంలో వైయస్సార్ ఫించన్ కానుకలో భాగంగా నూతన ఫించన్లు మరియు ఫించన్ 2500 నుంచి 2750 కి పెంపుదలను హర్షిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సిఎం రాజన్న దొర హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మ్యానిఫెస్టో లో పొందుపరిచిన ప్రతీ పథకాన్ని అమలు పరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు.నియోజకవర్గం లో అభివృద్ధి అంతా తాను అధికారపార్టీ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసానన్నారు. అభివృద్ధి అంతా నాడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నేడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే జరిగిందన్నారు. ఈ విషయం పై బహిరంగ చర్చకు రావాలని పత్రికా ముఖంగా పలుపర్యాయాలు సవాలు చేసిన ప్రతిపక్ష నాయకులు స్పందించలేదన్నారు. అడ్డగోలు వాదన,విమర్శలు తప్ప ప్రతిపక్షం వల్ల ప్రజ లకు ఒరిగేదేమీలేదన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ప్రచార ఆర్భాటాల వలన గోదావరి పుష్కరాలలో 29మందిని బలితీసుకున్నారన్నారు. కందుకూరులో 8 మంది, గుంటూరులో ముగ్గురిని బలి తీసుకున్నారని చంద్రబాబుపై ఉపముఖ్యమంత్రి రాజన్నదొర ధ్వజమెత్తారు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో నలభై మందిని బలిగొనడం తప్ప చంద్రబాబు వల్ల రాష్ట్రానికి ఏ మాత్రం ప్రయోజనం చేకూరలేదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రాములమ్మ, స్థానిక సర్పంచ్ రెడ్డి.సుకన్య, జిల్లా గ్రంధాలయాల చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి, ఎఎంసి చైర్‌పర్సన్ అనంతకుమారి,వైస్ ఎంపిపిలు రెడ్డి. సురేష్, సువ్వాడ గుణవతి,ఎఎంసి వైస్ ఛైర్మన్ బంకురు శ్రీనివాసరావు తదితర్లు పాల్గొన్నారు.

డి ములగ లో ప్రత్యేక పారిశుధ్య పనులు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని ములగ పంచాయతీ డి ములగ గ్రామంలో సర్పంచ్ మడక కృష్ణ వేణి మాజీ సర్పంచ్ మడక విశ్వనాథం పంచాయతీ సెక్రటరీ ఫకీరు పర్యవేక్షణ లో బుధవారం శానిటేషన్ పనులు చేపట్టారు. గ్రామంలో ఉన్న కాలువల్లో రోడ్డుపై ఉన్న చెత్తచెదాలను నిల్వ ఉన్న మురుగనీరును వర్షం నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవేణి మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టి గ్రామాన్న పరిశుభ్రంగా ఉంచడం జరిగిందని అన్నారు. ప్రజలు పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రతను కూ పాటించి ఆరోగ్య సూత్రాలను అనుసరించాలన్నారు ఇంటికి సంబంధించిన చెత్తచెదారాలు ఏవైన్నా ఉంటే విచ్చలవిడిగా కాలువల్లో రోడ్డుపై పారబోయకుకొండ పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. దీనివలన గ్రామంం పరిశుభ్రంగా వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు.

నూతన పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కళావతి



విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో నూతనంగా మంజూరైనటువంటి 278 నూతన పెన్షన్లు పాలకొండ ఎమ్మెల్యే కళావతి చే పంపిణీ జరిపారు. వైయస్సార్ ప్రభుత్వం పెన్షన్ దారులకు రూ 2750 నూతన పెన్షన్ అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే విధంగా ఈ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ, జడ్పిటిసి సవరలక్ష్మి, ఎంపీడీవో గీతాంజలి, ఎ ఈవో పి ఆర్ సత్యం, సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

20 లీటర్ల నాటు సారతో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-సీతంపేట: మండలం మండ గ్రామ పంచాయతీ పరిధిలో గల మారుమూలకొండలో నాటు సార తయారుచేసి20 లీటర్లు తరలిస్తున్న వ్యక్తి నీ సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ నీలకంఠరావు తమ బృందంతో వెళ్లి వ్యక్తిని పట్టుకుని అరెస్ట్ చేసి రిమైండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు. సీతంపేట మన్యం ప్రాంతంలో ఎటువంటి అక్రమ వ్యాపారాలు చేసిన నాటు సారా తయారుచేసి అమ్మకాలు జరిపిన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామ సభల్లో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గ్రామాల్లో నిర్వ హిస్తున్న సభల్లో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవో అకిబ్ జావిద్ అన్నారు. బుధవారం మండలంలోని నర్సిపురం సూడిగం పెద్ద బండపల్లి తదితర గ్రామాల్లో ఆయా సచి వాలయం వద్ద గ్రామసభలను సర్పంచుల అధ్యక్ష తన నిర్వహించారు ఈ సందర్భంగ్గా ఎంపీడీవో అక్కిప్జావిద్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి జరగా లంటే ముందుగా గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించాలన్నారు వాటికి సంబంధిత అధికారులతో అభివృద్ధికి తగిన సూచనలు సలహాలు తీసుకొని ప్రణాళికలను రూపొందించుకోవలసిన అవసరం ఎంతైన్నా ఉందన్నారు సాంకేతిక లోపాలు ఉన్నట్లయితే సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు కార్యక్రమంలో సర్పంచులు చెరుకుపల్లి బంగారమ్మ తిరుపతిరావు లక్ష్మి గ్రామస్తులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బగ్గందొరవలసలో 'ఇదేంఖర్మ ...'



విశాలాంధ్ర-సీతానగరం:మండలంలోని బగ్గందొర వలస గ్రామంలో ఇదేంఖర్మ -మన రాష్ట్రానికి కార్యక్రమంను టీడీపీనియోజక వర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో బుదవారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి గతమూడున్నర ఏళ్లలో వైఎస్సార్సీపీ అన్నివిధాలుగా వైఫల్యం చెందిందని తెలిపారు. నిరుద్యోగం, ఆడబిడ్డలకు భద్రత ఏది, బాదుడే బాదుడు, మద్యాంధ్ర ప్రదేశ్, ఊసేలేని అభివృద్ధి, కానరానిరోడ్లు, ఇసుక ఇక్కట్లు, ఏపీరాజదాని ఏది?, అనకొండలా అవినీతి, షాక్ కొట్టించే కరెంటుధరలు, గిట్టనిగిట్టుబాటుధరలు తదితర అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. టిడిపినాయకులు ఇదేంఖర్మ గోడపత్రికలు ప్రతీ ఇంటివద్ద అందజేసి ప్రభుత్వ వైపల్యాలను వివరిం చారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గర్భాపు ఉదయభాను, మండలటిడిపి అధ్యక్షుడు కొల్లి తిరుపతిరావు, ప్రధానకార్యదర్శి రౌతు వేణుగోపాలనాయుడు, సాల హరి,బుడితి శ్రీను, నాగభూషణ రావు, సూర్యనారాయణ, నబ్బాన శ్రీను,సింహాచలం,లక్ష్మణ, యోగేశ్వరరావు, దాసరి సింహాచలం తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబును కుప్పం పర్యటనకు వెళ్ల కుండా అడ్డుకోవడం అన్యాయమని, బహిరంగ సభ లు, రోడ్ షోలు నిషేధిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను నిరసిస్తూ సీతానగరం మండల కేంద్రం లోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర కళ్ళకు రిబ్బన్లు కట్టుకొని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీజనల్ వసతిగృహం ఏర్పాటు

విశాలాంధ్ర-పాచిపెంట : ఎన్ఎన్ఎన్ మండలంలో గల కర్రివలస గ్రామంలో నీడి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీజనల్ వాస్తుగృహం ఏర్పాటు చేసినట్లు నేడు స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ పి వేణుగోపాలరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గల కుటుంబీకులు ఉపాధి కోసం వలసలు వెళ్ళినప్పుడు వారి పిల్లలకు ఆసరాగా ఈ సీజనల్ వస్తు గృహాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఈ వస్తు గృహంలో భోజనాలతో పాటు విద్య వాసతి సౌకర్యాలతో పాటు ఆటపాటలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం నాలుగు నెలల పాటు కొనసాగుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కర్రివలస గ్రామ సర్పంచ్ తో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రైలు నుండి జారిపడి యువకుడు మృతి



విశాలాంధ్ర-బెలగాం : పొట్టకూటి కోసం ఊరు కాని ఊరు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తూ రైలు నుండి జారిపడి యువకుడు దుర్మరణం పాలైన హృదయ విధారక సంఘటన బుధవారం ఉదయం జరిగింది. పార్వతీపురం గవర్నమెంట్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. క్రిష్ణా జిల్లా ముసునూరు మండలం అక్కిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాంబాబు(25) మరికొంతమందితో కలసి కొమరాడ మండలం చినఖేర్జల గ్రామంలో పొలంలో కంచె వేయడానికి పనికి వచ్చి ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో బుధవారం ఉదయం రాయగడ నుండి వస్తున్న బొకారో ఎక్స్ ప్రెస్ రైలు జనరల్ బోగీలో రద్దీ ఎక్కువగా ఉండడంతో రైలు బోగీ మెట్ల దగ్గరగా నిలబడి ప్రయానిస్తుండడంగా మరిపివలస గ్రామం రైల్వే గేటు వద్ద ప్రమాదవశాత్తు జారి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పార్వతీపురం గవర్నమెంట్ రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి మార్చ్యురీకి తరలించారు. విజయనగరం రైల్వే ఎస్ఐ రవివర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి : నల్ల బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో గల ఆంధ్రప్రదేశ్ ఎఫ్‌సీఐ గిడ్డంగుల్లో హమాలీలుగా విధులు నిర్వహిస్తున్న కళాసిలు యొక్క పెంచిన జీతాలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ విధుల్లో పాల్గొన్నారు. తాము పనిచేస్తున్న ప్రాంగణంలో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించాలని, త్రాగునీరు విశ్రాంతి భవనం ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాసి యూనియన్ నాయకుడు బిడ్డిక చంద్రవాసు, దిలీప్ కుమార్, మురళి, రాజారావు, మోహన్, కాంతారావు, లవ రాజు, దుర్గారావు, ధర్మారావు పాల్గొన్నారు.

వై.ఎస్.అర్. పింఛన్ కానుక పంపిణీ



విశాలాంధ్ర-భామిని: అర్హులైన లబ్ధదారులకు నూతన "వై.యస్.ఆర్ పెన్షన్ కానుకలను ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలో 174 మంది అర్హులైన కొత్త పెన్షన్స్ లబ్ధిదారులుకు వై.యస్.ఆర్ పెన్షన్ కానుకలను బుధవారం మహిళ సమైఖ్య సమావేశ మందిరం లో బుధవారం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి తన ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలు యొక్క కష్టాలను చూసి, విన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రజాసంకల్ప యాత్రలో ప్రజలుకు చెప్పిన విధముగా, అలాగే 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన నవరత్నాలు హామీలును దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి హామీలను నెరవేర్చని విధంగా జగనన్న ముఖ్యమంత్రిగా నెరవేర్చుతూ.. బివై.యస్.ఆర్ పెన్షన్ కానుక అనే సంక్షేమ పథకంలో భాగంగా ఈనెల నుండి పెన్షన్ నీ లిరూ.2,750/- కు పెంచడం జరిగిందని ఆమె అన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు ఒక పెన్షన్ మంజూరు చేయాలంటే మొదటి నెల పెన్షన్,పెన్షన్ లబ్ధిదారులు నుండి తీసుకునే వారని,లంచం ఇవ్వనిదే జన్మభూమి కమిటీలు పెన్షన్ మంజూరు చేసేవారు కాదని, తెలుగుదేశం పార్టీ అయితేనే పెన్షన్లు జన్మభూమి కమిటీలు మంజూరు చేసేవారని, ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా అర్హులే దరఖాస్తు చేసుకున్న తరువాత పెన్షన్ అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఎటువంటి లంచాలు లేకుండా జగనన్న తన పాలనలో అందజేస్తూ మార్పు తీసుకు వచ్చి,రాజకీయ పార్టీలుకు అతీతంగా సీఎం జగనన్న పెన్షన్స్ మంజూరు చేస్తున్నరని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ తోట సింహాచలం, ఎం.పి.టి.సి బిద్దిక తులసి, వైస్ ఎం.పి.పి బొనగడ్డి ధర్మారావు, జడ్ పి.టి.సి బోద్దేపల్లి చిన్నమ్మీ, తింగ అన్నజీ ,మజ్జి మోహనరావు, తోగరాన శ్రీను, వలురౌతు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీలో బీఎల్ఓ పాత్ర కీలకం

విశాలాంధ్ర - పార్వతీపురం/ పార్వతీపురం టౌన్ : ఓటరు జాబితా తయారీలో బి.ఎల్.ఓ. పాత్ర కీలకమని ఓటరు జాబితా పరిశీలకులు ఏ. బాబు అన్నారు. ఓటరు జాబితా పరిశీలకులు జిల్లాలో బుధవారం పర్యటించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓటరు నమోదు అధికారులు, సహాయ ఓటరు నమోదు అధికారులతో ఓటరు జాబితాపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా పరిశీలకులు ఏ. బాబు మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ.) ఓటరు జాబితా తయారీలో కీలకంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో బి.ఎల్.ఓ.ల పనితీరు సంతృప్తికరంగా లేదని, సక్ర మంగా పని చేయని బి.ఎల్.ఓ. లపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చేర్పులు, మార్పులు, తొలగింపుల



అంశంలో బి.ఎల్.ఓ.ల పరిశీలన పక్కాగా ఉండాలని ఆయన స్పష్టంచేశారు. బి.ఎల్.ఓ.లు ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేసి, తప్పులు లేని ఓటరు జాబితా తయారుచేయాలని ఆయన ఆదేశించారు. నియోజక వర్గాల వారీగా కొన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో చేపట్టిన చేర్పులు, మార్పుల జాబితాలను రేండమ్ చెక్ చేశారు. రేండమ్ చెక్ లో పాలకొండ నియోజక వర్గం పోలింగ్ కేంద్రం 47, కురుపాం నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రం 24, పార్వతీపురం నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రం 10, సాలూరు నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రం 27 బి.ఎల్.ఓ.ల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సరైన ఓటరు జాబితా తయారీలో అలక్ష్యం, నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి బి.ఎల్.ఓ.లు, అధికారులు చర్యలకు గురి కాగలరని సూచించారు. జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. ఫారం 6 - 12929, ఫారం 8 - 792, కేసులు అక్టోబరు నుండి అందాయని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, ఓటరు నమోదు అధికారులు డా.బి.నవ్య, నూరుల్ కమర్, కె.హేమలత, సహాయ ఓటరు నమోదు అధికారులు, ఎన్నికల ఉప తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులతో సమావేశం



విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం సర్కిల్ పరిధిలోని మహిళా పోలీసులతో బుధవారం సిఐ అప్పలనాయుడు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని బెల్ట్ షాపు నిర్వహణ పండగ వేలలో తలుపులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించడం మరియు అసాంఘిక కార్యక్రమాల మొదలగు వాటిపై ఇన్ఫర్మేషన్ సేకరించి తనకు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో గజపతినగరం ఎస్సై సిహెచ్ గంగరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల పెన్నిది సీఎం వైఎస్ జగన్



విశాలాంధ్ర - వేపాడ : బడుగు బలహీన వర్గాలకు, పేదలకు వృద్ధులకు మాటలతో కాకుండా చేతలతో ఆర్థికంగా అభివృద్ధి చేసింది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డేనని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రం వేపాడలోని చెరుకుల కాటా ఆవరణలో మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే వేపాడ మండలానికి సంబంధించి 235 మందికి నూతన పెన్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించడంతో పాటు తను ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఏడాది పింఛన్ పెంచుతూ రూ.3000లు పెన్షన్ మొత్తాన్ని పెంచి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఆనాడు నారా చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు కూడా కేవలం రూ.1000లు మాత్రమే పెన్షన్ ఇచ్చే వారని మొత్తంగా 39 లక్షల పెన్షన్లు మాత్రమే ఇవ్వగలిగారన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ మొత్తాన్ని రూ.2250లకు పెంచడమే కాకుండా 64 లక్షల మందికి నేడు పెన్షన్లను పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు . పార్టీలకతీతంగా కులం మతం వర్గం అర్హతే ప్రామా ణికంగా లబ్ధిదారులకు 1వ తేదీ తెల్లవారేసరికి గ్రామ వాలంటీర్లు ప్రతి గడపకు తిరిగి పెన్షన్ అందజేయడం జరుగు తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, నెడ్ కేఫ్ డైరెక్టర్ చలుమూరి పద్మావతి జెడ్పీటీసీ సేనాపతి అప్పారావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మేరపల సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగన్నాథం, వైస్ ఎంపీపీలు అడపా ఈశ్వరరావు, దాయిరి ముత్యాలమ్మ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి



విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో భుదవారం పేద ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా పింఛన్లు సొమ్ము పెంచడంతో పాటు నూతన పింఛన్లు మంజూరు చేయడంతో రాష్ట్రంలో పింఛన్లు పండగ జరుగు తుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం నూతనంగా మంజూరు అయిన పింఛన్లు మరియు సామాజిక పింఛన్లు ఆయన చేతులు మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9699 మంది లబ్ధిదారులకు 2500 నుంచి 2750 పింఛన్ సొమ్ము పెరిగిందని,354 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమా లక్ష్మీ, జడ్పీటీసీ గర్భాపు లూర్థు, ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ, వైసీపీ నాయకులు నర్సుపల్లి బాబ్జిరావు, మద్రాపు జగన్నాథం, తెంటు సత్యం నాయుడు, బొమ్మి తిరుపతి, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కరించే దిశగా బీజేపీ కార్యాచరణ



విశాలాంధ్ర - శృంగవరపుకోట : పెండింగులో ఉన్న విశాఖ-అరకు జాతీయ రహదారి అభివృద్ధి విషయమై ఎన్హెచ్ఏఐ రాష్ట్ర ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడానని, త్వరితగతిన ఈ జాతీయ రహదారి నిర్మాణం పూర్తికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భారతీయ జనతా పార్టీ ఎంపీ జీవిఎల్ నరసింహారావు వెల్లడించారు. అవసరమైన పక్షంలో జాతీయ రహదారుల కేంద్ర మంత్రి గడ్కరీని కలుస్తామని స్పష్టం చేశారు. ఎస్.కోట నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం ఎస్.కోటలోని పైడిమాంబ ఫంక్షన్ హాల్లో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన ప్రెస్మీట్లో జీవిఎల్ మాట్లాడుతూ విశాఖపట్నం - అరకు జాతీయ రహదారి పూర్తయితే నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలు పర్యాటక అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా రోడ్లు, వ్యవసాయం, పంటల మద్దతు ధర, రైల్వే అండర్ బ్రిడ్జిలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి తదితర సమస్యలను గుర్తించిన అనంతరం బీజేపీ నాయకులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి వారంరోజుల వ్యవధిలో విజయనగరం జిల్లా కలెక్టర్ను కలిసి సమర్పించనున్నట్లు ప్రకటించారు. కొత్తవలసలో వర్షం పడితే రైల్వే అండర్ బ్రిడ్జి నీట మునిగే విషయం తెలుసుకుని డీఆర్ఎంతో మాట్లాడామన్నారు. ఇక అక్కడి ప్రజలు కోరుతున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ విషయం కూడా పరిశీలిస్తామన్నారు. బీజేపీని గ్రామ, మండల స్థాయిల్లో సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు మరిన్ని పర్యటనలు చేయనున్నామని వెల్లడించారు. అలాగే మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో తరుచుగా సమావేశాలు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో 156 అసెంబ్లీ సీట్లు కైవసం చేసుకోవడం వెనుక గ్రామస్థాయిలో బీజేపీ సంస్థాగతంగా బలంగా ఉండటమే కారణమన్నారు. ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు ఎం.రవీంద్ర మాట్లాడుతూ ఎస్.కోట మండలం లోని 26 పంచాయతీల్లో ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై స్థానిక నాయకులతో చర్చించారు. బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ సీహెచ్.ఆర్.కె ప్రసాద్, సీనియర్ నాయకులు యలమంచిలి ప్రసాద్, డి.దాశరథి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి జగదీశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్ వర్మ పాల్గొన్నారు.

ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు

ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర



విశాలాంధ్ర - పాచిపెంట : సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ కే చేరే విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు మరియు ఉప ముఖ్య మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు మండలంలో గల గురువు నాయుడుపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన లబ్ధిదారుల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు వివరాలను తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు అమలతో పాటు అవి ప్రజలకు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకునేందుకు మీ ఇంటికే మంత్రులను పంపించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే విధంగా సచివాలయాలను ఏర్పాటు చేసి వాలంటీర్లను నియమించిన అరుదైన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని కొనియాడారు. ఏ చిన్న పనికి కార్యాలయాలు చెట్టు కాలు అరిగేలా తిరగకుండా పథకాలను మీ ఇంటికే నేరుగా అందించే విధంగా రూపకల్పన చేసి దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా కీర్తిని సంపాదించుకున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలనందుకొని మళ్లీ ముఖ్యమంత్రిని వైయస్ జగన్మోహన్ రెడ్డినే చేస్తే ఈ సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగుతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గురు నాయుడుపేట సర్పంచ్ గొట్టాపు చిట్టమ్మ మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు గొట్టాప్ ముత్యాల నాయుడు వైస్ ఎంపీపీ ధనుంజయ రావు ఎంపీపీ ప్రతినిధి వీరం నాయుడు పాచిపెంట ఎంపీటీసీ దండి ఏడుకొండలరావు మాజీ వైస్ ఎంపీపీ ఈ గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - బెలగాం : జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఫిబ్రవరి 11వ తేదిన జిల్లా కోర్టు నందు నిర్వహించబడుతుందని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు తెలిపారు. కోర్టులలో పెండింగులో ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసుల కక్షిదారులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. కేసులు పరిష్కారానికి రాజీ మార్గమే ఉత్తమ మార్గమని, కేసులు పరిష్కారం చేసుకొని డబ్బు, సమయం ఆదా చేసుకోవాలన్నారు.

నూతన వైయస్సార్ పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండల పరిషత్ కార్యాలయం లో గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య చేతుల మీదుగా నేడు కొత్తగా మంజూరు కాబడిన వివిధ రకాల 214 పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు కడు బండి రమేష్ నాయుడు బుధవారం స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఎంపీటీసీ లు, వైసీపీ నాయకులు పాల్గొనాలని కోరారు.

విద్యార్థులు లక్ష్యం దిశగా ఆలోచన చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : విద్యార్థులు లక్ష్యం దిశగా ఆలోచన చేయాలని జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు, మన్యం జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్. ఈ.డాక్టర్ ఎం.వీ.ఆర్ కృష్ణా జీ పిలుపునిచ్చారు. ఈ మేరకు జన విజ్ఞాన వేదిక మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్వతీపురం లోని వేద్రశ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణా జీ మాట్లాడుతూ చదువు కు పేదరికం సమస్య కాకూడదని అన్నారు. చదువు కోసం అంబేద్కర్ లాంటి మేధావులు ఎన్నో అవమానాలు, ఇబ్బందులు, సమస్యలు అధిగమించి లక్ష్యాన్ని చేరుకు న్నారని గుర్తు చేస్తూ ఆ విధంగా విద్యార్థులు ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు, పంచాయతీ రాజ్ డీఈఈ ఆర్.రత్న కుమార్ మాట్లాడుతూ ఈ దశలో భవిష్యత్తును నాశనం చేసే అనేక పరిస్థితులు ఎదురౌతాయని వాటిని నియంత్రించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక కార్య నిర్వాహక కార్యదర్శి పి.రంజిత్ కుమార్ అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టీ.వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నసంతర్పణ

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయం ఆవరణలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు, ఆయన సోదరులు వైసిపి మండల అధ్యక్షులు శంబంగి వేణుగోపాల నాయుడులు అయ్యప్ప పూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి నియోజక వర్గంలో గల స్వాములకు అన్నప్రసాదాన్ని నిర్వహించారు. అనంతరం స్వాములకు ఫలదానం చేసి దుప్పట్లు పంపిణీ చేశారు.

రూ.1.60 లక్షల సీఎం సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర - వేపాడ : - మండలంలోని కరకవలస గ్రామానికి చెందిన పాము రోహిత్ కుమారుకు సీఎం సహాయనిధి నుండి రూ.1.60 చెక్కు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతుల మీదుగా బుధవారం అందించారు. పాము రోహిత్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి తక్షణ వైద్యం చేయించుకోవడంతో సుమారు రూ.4లక్షల పైగా ఖర్చు అయిందని ఈ మేరకు సీఎం సహాయ నిధికి అర్జీ చేసుకోవడంతో తక్షణం సీఎం సహాయనిధి నుండి రూ.1.60 లక్షలు మంజూరు చేయించి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడంతో ఆ కుటుంబం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం మండలం, డీకే పట్నం సచివాలయం ఆడారు పంచాయతీ పరిధిలో గల దిగువ ఆడారు, గేది గుమ్మిడి వలస, సామడవలస మరియు కొత్తాడ గిరిజన గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించారు. గడప గడపకు వెళ్లి గిరిజన ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని సమస్యలు ఏమైనా అంటే వాటిని అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటుగ వెంటనే పరిష్కారం కానీ సమస్యలు అయితే అధికారులచే నమోదు చేయించి వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశించడంతో పాటు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథ రావు, ఏఎంసి చైర్ పర్సన్ ఏం.బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, ఎంపిడిఓ అకీబ్ జావేద్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, బి రవి కుమార్, జక్కు ప్రవీణ్ కుమార్, జీ శంకర్రావు, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఎస్ శ్రీరాములు నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు ఏం.సత్యంనాయుడు, బలగ నాగేశ్వరరావు, బి.కృష్ణమూర్తి, వి గురురాజు, మజ్జి శేఖర్, ఏం.విశ్వనాథం, బి.రామకృష్ణ, వై ప్రతాప్, ఎస్ రాజారావు, సిహెచ్ శివాజీ, కే సత్యన్నారాయణ, టి.రవికుమార్, బి.త్రినాథ, స్కూల్ కమిటీ చైర్మన్ పి.శ్రీనివాసరావు, ఏ.రామకృష్ణ, ఉదయాన సంకుంతలమ్మ, ఎక్స్ సర్పంచ్ మహాపాత్రు రాజులమ్మ, గణేష్, మజ్జి కృష్ణ, సుందరరావు, సన్యాసి నాయుడు, లచ్చయ్య, మండల అధికారులు ఎంపిడిఓ, ఏంఆర్ఓ, ఏఓ, ఏపిఓ, ఏపిఏం, వ్యవసాయ అధికారి, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి జాబ్ కార్డు దారునికీ పని కల్పించాలి



విశాలాంధ్ర - కురుపాం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని డ్వామా పి.డి రామచంద్రరావు ఉపాధిహామి సిబ్బందికి ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సముదాయంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మ వలస మండలాల ఉపాధిహామి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పనికి హాజరు అవుతున్న వేతనదారుల సంఖ్య తగ్గటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం క్లస్టర్ ఎపిడి చంద్రమ్మ, ఎపిఓలు పి.బావాజీ, సురేష్ నాయుడు, రామకృష్ణ, ఈసిలు తేజేశ్వరరావు, మూర్తి, మనోజ్, టెక్నికల్ల అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన



విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎస్.ఐ నీల కంఠం అధ్వర్యంలో పోలీస్ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల నుద్దేశించి ఎస్ఐ మాట్లడుతూ సమాజంలో ఏ విధంగా విద్యార్థులు ఉండాలన్న అంశంతో పాటు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బొబ్బిలి రేణుక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తెర్లి. రవికుమార్, దాసరి రామకృష్ణ, జూనియర్ లెక్చరర్లు ప్రసాదరావు, అల్లాడా రామారావు, నవీన్, కిషోర్, వినోద్, అత్మ నాయుడు, వసంత కుమార్ శ్రీధర్, గంగరాజు, అమ్మాజీ, అరుణకుమారి, మయూరి, ఇందిరా, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఇనిస్టిట్యూట్లపై చర్యలు తీసుకోవాలి



విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాసవి పాఠశాలతో పాటు ఏపీ ఇన్స్టిట్యూట్, త్రినేత్ర పాఠశాల అనే పేరుతో మూడు సంస్థలు నడుపుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి కే.సన్యాసి పాత్రుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా విద్యాశాఖధికారి లింగేశ్వర రెడ్డికి వినతిపత్రం సమర్పించినట్లు పాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రుడు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇదే సంస్థపై గతంలో ఫిర్యాదు చేశామని, అందులో భాగంగా డిప్యూటీ డిఈఓ వాసుదేవరావు వచ్చి పరిశీలన చేశారన్నారు. 50 మంది విద్యార్థులు అనధికారికంగా ఉన్నట్లు గుర్తించా మని తెలియజేశారని, అయినప్పటికీ వాటిపై చర్యలు తీసుకోలేదని వ్యాఖ్యానించారు. ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలియడంలేదని, కావున వాటిపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరామని చెప్పారు. వినతిపై డీఈఓ స్పందిస్తూ తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పాత్రుడు తెలియజేశారు.

పార్టీ నిర్మాణంపై దృష్టి సారించండి

బీజెపీ రాజ్యసభ సభ్యులు జివిఎల్. నరసింహారావు



విశాలాంధ్ర - జామి : మండలంలో భారతీయ జనతాపార్టీ నిర్మాణంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని, అందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని బిజెపీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు తెలిపారు. ఎస్కోట నియోజకవర్గంలోని మండలాలలో పర్యటనలో భాగంగా ఆయన బుధవారం జామిలో పర్యటించారు. ఆయనకు మండల పార్టీ అధ్యక్షుడు పి.వి.భాస్కరరావు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా భాస్కరరావు ఇంట్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎంపి మాట్లాడుతూ దేశాన్ని మంచి పాలనతో ముందుకు తీసుకువెళ్తున్న నరేంద్రమోడీ ఆద్వర్యంలో గ్రామ స్థాయిలో ఆయన పాలనపైనా, బీజేపీ విదానాలపైనా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి అన్ని విదాలా బిజెపీ రక్షణగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో తాను పర్యటించి ప్రధాన సమస్యలను తెలుసుకుంటానన్నారు. వీటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతానన్నారు. ఈసందర్భంగా కార్యకర్తలకు పలు సూచనలు అందించారు. పార్టీలోకి మరింతమంది వచ్చేలా చూడాలన్నారు. బిజెపీ అనుభంద కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు ఎం.రవీంద్ర, మహిళామోర్చ జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిది సుజాత, మండల మహిళామోర్చ అధ్యక్షురాలు పాపయ్యమ్మ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు జొన్నాడ ప్రకాషరావు, సీనియర్ నేత వర ప్రసాద్, పార్టీ మీడియా సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డిఎస్.వర్మ తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ పట్ల భయం వద్దు... జాగ్రత్తలు అవసరం



విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : కోవిడ్ పట్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అయితే జాగ్రత్తలు పాటించడం అవసరమని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎస్.వి.రమణ కుమారి స్పష్టం చేసారు. ప్రస్తుత వాతావరణం పొగమంచు ఘనంగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ప్రజలు వేడి ఆహారాన్ని తీసుకోవడంతో పాటు, కోవిడ్ లక్షణాలు కనిపిస్తే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. బుధవారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి 1న బొండపల్లికి చెందిన భార్య భర్తలు ఆస్ట్రేలియా నుండి సింగపూర్ మీదుగా విశాఖ ఎయిర్పోర్ట్ లో దిగారని, వారిలో ఎలాంటి కోవిడ్ లక్షణాలు లేవని, వారికీ రావిడ్ పరీక్షలు చేయగా ఇద్దరికీ పోసిటివ్ వచ్చిందని, ఆ తర్వాత ఆర్.టి.పి.సి.ఆర్ పరీక్ష చేయగా భార్య పోజిటివ్, భర్త నెగటివ్ గా వచ్చారని తెలిపారు. వారిని బొండపల్లి లో హెూం ఐసోలేషన్ లో ఉంచి వైద్యుల పర్యవేక్షణ చేస్తున్నారని, వారిద్దరూ ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నారని తెలిపారు. వీరు 3 డోస్ లలో వాక్సినేషన్ వేయిన్చుకున్నప్పటికీ కోవిడ్ వచ్చిందని కావునా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 80 శాతం మందికి వాక్సినేషన్ పూర్తి అయ్యిందని, మిగిలిన వారు కూడా ముందుకు వచ్చి వాక్సిన్ వేయించుకోవాలని, వాక్సిన్ వేయించుకున్న వారికీ కోవిడ్ వచ్చినా ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. వాక్సిన్ వేయించుకున్న వారు కూడా మాస్క్ తప్పనిసరిగా వాడాలని, చేతులు తరచుగా కడుక్కోవాలని, భౌతిక దూరాన్ని పాటించాలని అన్నారు. పండగలు వేడుకలకు అవసరమైతే తప్పా దూరంగా ఉండడం మంచిదని తెలిపారు.

సమస్యలపై పోరాడుతున్న విద్యార్థులపై బెదిరింపులు ఆపాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : యం.ఆర్(స్వయంప్రతిపత్తి) కళాశాల ప్రధాన గేటు వద్ద ఫీజుల పెంపుకై, విధ్యార్ధుల సమస్యల పరిస్కరనికై ప్రశ్నించిన విద్యార్థుల పై బెదిరింపులకు పాల్పడి, సోకాజు నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తూ విద్యార్థులకు అండగా ఏస్.ఎఫ్.ఐ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఎఫ్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ విజయనగరం పట్టణం లో గల మహారాజ డిగ్రీ కాళాశాలలో ఫీజుల సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని,ఈ సమస్యల పరిష్కరానికై కాలేజి ప్రిన్సిపల్ ప్రశ్నించిన విద్యార్థులకు సోకాజు నోటీసులు ఇవ్వడం,విద్యార్ధులను పరీక్షల సమయంలో హల్ టికెట్స్ ఆపివేయడం,లేబ్ లు జరిగే క్రమంలో బెదిరించడం వంటి వాటికి పాల్పడుతున్నారని వీటిని ఎస్.ఎఫ్.ఐ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వెంటనే మనసస్ యాజమాన్యం, ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని అలాగే విద్యాదివేన తల్లి అకౌంట్ లో పడితెనె కళాశాల ఫీజు కట్టాలి అని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్సా సత్యన్నారాయణ తెలిపారు అని విద్యార్థులకు తెలియజేశారు. సమస్యలు పరిస్కారం కాని యెడల ఈ ఉద్యమం మరింత ఉధృక్తంగా మారుతుందని తెలియజేశారు.

ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించాలి



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. హౌసింగు, గ్రామీణ నీటి సరఫరా, నరేగాపనులు, పంచాయతీ, రెవిన్యూ శాఖల ద్వారా అమలవుచున్న ప్రభుత్వ పథకాల లక్ష్యాలఛేదనపై మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన మొత్తం ఇళ్లను వెంటనే గ్రౌండింగు చేయించాలని, ఇంటి స్థలాలు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని తెలియజేయాలని, లేనిచో వారికి కేటాయించిన ఇంటిస్థలాలురద్దు చేయబడతాయని తెలియజేయాలన్నారు. మొదటి విడతలో ఇరవైనాలుగు వేల ఏడు వందల నలబై ఇళ్లు మంజూరు చేస్తే, ఇంకా మూడువేలముప్పదిఆరు మంది నిర్మాణాలు ప్రారంభించ లేదని, వారు వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని తెలిపారు. లేఅవుట్లలో కీలకమైన పెండింగు పనుల వివరాలు వెంటనే పంపించాలన్నారు. సాలూరు మున్సిపాలటి, మండలానికి పార్వతీపురం ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి, పార్వతీపురం మున్సిపాలిటీకి రెవిన్యూ డివిజినల్ అధికారి గృహనిర్మాణ ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జలజీవన్ మిషన్ పనులకు రెండు వందల కోట్ల రూపాయలు నిధులు మంజూరైనాయని, చేపట్టవలసిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నరేగా పనులకు ఎనబై అయిదు లక్షల రూపాయలు లక్ష్యం కాగా ఎనబై లక్షల రూపాయలు పనులు చేసి తొంబైశాతం లక్ష్యం పూర్తిచేసారని, లక్ష్యానికి మించి పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టరు ఓ.ఆనంద్, ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా వైద్య శాఖాధికారి జగన్నాధరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎస్.డి.వి.రమణ,జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు తదితరులున్నారు.

మైత్రీమీడియా సంక్రాంతి సంబరాలు



విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : దేశ సంస్కృతి, సంప్రదాయాల ఔనత్యాన్ని భావి తరాలకు తెలియజేసే గురుతర బాధ్యతను మైత్రీ మీడియా తీసుకుందని మైత్రీమీడియా యాజమాన్య ప్రతినిధి అవనాపు విక్రమ్ అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ ఏడాది కూడా మైత్రీమీడియా ప్రేక్షకుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహించిందని ఆయన అన్నారు. బుధవారం నగరంలోని కోట జంక్షన్లోని మైత్రీ మీడియా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్మస్, న్యూ ఇయర్ సందర్భంగా ట్రెజర్ కార్యక్రమాన్ని నిర్వహించి, విజేతలకు విలువైన బహుమతులు అందిస్తు న్నామని అన్నారు. ఈ నెల 10న అనగా మంగళవారంగురజాడ కళాక్షేత్రంలో రంగోలి కార్యక్రమాన్ని, చిన్నారుల కోసం ఫ్యాన్సీ డ్రస్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నాట్టు పేర్కొన్నారు. ట్రెజర్ హంట్లో పాల్గొన్న వారికి డ్రా తీసి, విజేతలను ఈ సంద ర్భంగా ప్రకటించారు. విజేతలకు 55 ఇన్చెస్ లెటెస్టు టీవీ, 43 ఇన్చెస్ లెటెస్టు టీవీ, 32 ఇన్చెస్ లెటెస్టు టీవీలు మూడు, వాషింగ్ మిషన్ ఒకటి, ఉడెన్ టీ పాయ్, వాటర్ ప్యూరిఫైయర్, నాలుగు జతల వెండి పట్టీలు, రెండు మైక్రో వోవెన్లు అందిజేస్తున్నామని పేర్కొన్నారు. విజేతల వివరాలను మైత్రీ మీడియా ఛానల్లో స్రోలింగ్ ఇస్తున్నామని తెలిపారు. ట్రెజర్ హంట్ విజేతలకు ఈ నెల 10వ తేదీన గురజాడ కళా క్షేత్రంలో బహుమతి ప్రధానం జరుగుతోందని వివరించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా రంగుల రంగవల్లులు రంగోళి పోటీలను ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు గురజాడ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. అలాగే సంక్రాంతి సంబరాల్లో భాగంగా తొమ్మిదేళ్ల లోపు చిన్నారుల కోసం కిడ్స్ ఫ్యాన్సీ డ్రస్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫస్ట్ ప్రైజ్ గా రూ.20 వేల షాపింగ్ ఓచర్, సెకెండ్ ప్రైజ్ గా రూ.15 వేల షాపింగ్ ఓచర్, థర్డ్ ప్రైజ్గా రూ.10 వేల షాపింగ్ ఓచర్ అందించడంతో పాటు పాల్గొన్న ప్రతీ ఔత్సాహికులకి ప్రత్యేక గిఫ్ట్ హ్యాంపర్ ఇవ్వను న్నట్టు ప్రకటించారు. వీటితో పాటు సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు అతితక్కువ ధరకే నాణ్యమైన ఇంటర్ నెట్ ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మీడియా సమావేశంలో మైత్రీమీడియా డైరెక్టర్ ముదునూరు సాయి నకుల్ వర్మ, ఆపరేటర్లు పాల్గొన్నారు.